RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
# ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

WANTED
ప్రభాత సూర్యుడు
www.prabhathasuryudu.com
రిపోర్టర్స్ కావలెను
తెలుగు పత్రికారంగ చరిత్రలో ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి సమకాలీన అంశాలను సంక్షిప్తంగా అందిస్తూ... ప్రజాదరణ పొందుతున్న ప్రభాత సూర్యుడు జాతీయ దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా ఇన్-ఛార్జీలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
కనీస విద్యార్హత, సమకాలీన సమస్యలపై అవగాహన.. తెలుగు భాషపై ప్రావీణ్యం కలిగిన అభ్యర్థులు సంప్రదించగలరు. అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
prabhathasuryuduedito r@gmail.com
https://youtube.com/@UstudioTV
94940 54338

RANGAREDDY, EDITION : 01, VOLUME :177 EDITOR: CHERUKU UPENDAR, DATE : SATURDAY 11 NOVEMBER 2023 PAGES:4, RATE: Rs.5/-
రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 177 ఎడిటర్ : చెరుకు ఉపేందర్ తేదీ : శనివారం 11 నవంబర్ 2023 పేజీలు : 4 వెల : 5/-



# కాంగ్రెస్..బీఆర్ఎస్‌లపై...
# ప్రతీకారం తీర్చుకుంటా..!

## దామోదర్ రాజనర్సింహను అడ్రస్ లేకుండా చేస్తా !!!
## పటాన్‌చెరు బిఎస్‌పి అభ్యర్థి నీలం మధు

- దామోదర్ రాజనర్సింహ ను అడ్రస్ లేకుండా చేస్తా
- కాంగ్రెస్, బి ఆర్ ఎస్ ల పై కన్నెర్ర
- ఆర్ఎస్ ప్రవీణ్ కు రుణపడి ఉంటా
- ముదిరాజుల సత్త ఏందో చూపిస్తా




బహుజన్ సమాజ్ పార్టీ తరపున కౌన్సిలర్ కొల్లూరి మల్లేష్ తో కలిసి నామినేషన్ వేస్తున్న నీలం మధు

**పటాన్చెరు-ప్రభాత సూర్యుడు**

రాత్రికి రాత్రి జరిగిన రాజకీయ పరిణామాలలో కాంగ్రెస్ కండువా తీసి బి ఎస్ పి కండువా వేసుకున్న నీలం మధు ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ పటాన్చెరు నియోజకవర్గంలో ఇండిపెండెంట్ గా పోటీ లో ఉండి గెలుస్తున్న అనే సమాచారం కాంగ్రెస్ ఏఐసీసీ పెద్దలు తెలుసుకొని హుటాహుటిన ఢిల్లీకి పిలిపించినట్లు తెలిపారు. రెండు మూడు రోజులు తీవ్ర చర్చలు జరిగిన తరువాత కాంగ్రెస్ జాతీయ పార్టీ నాయకుడు మల్లికార్జున్ గర్గే తనను పటాన్చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయమని అందుకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పడంతో కాంగ్రెసులో చేరానని అన్నారు. కాంగ్రెస్ లో ఉన్న కుట్ర దారులను పసిగట్ట లేకపోయానని అన్నారు. తనకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వడాన్ని కొంతమంది జీర్ణించుకోలేక తనపై తప్పుడు సమాచారాన్ని ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ నుండి తప్పించారని అన్నారు. ప్రధానంగా ఉమ్మడి మెదక్ జిల్లా ఆందోల్ నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దామోదరం రాజనర్సింహ కుట్ర దారుడని అన్నారు. ఎటువంటి పరిస్థితుల్లో అయినా దామోదర్ రాజనర్సింహను ఎన్నికల్లో ఓడించి అడ్రస్ లేకుండా చేస్తానని అన్నారు. అందోల్ నియోజకవర్గం లో ముదిరాజుల ఓట్లు అధికంగా ఉన్నాయని అందరూ రాజనర్సింహకు వ్యతిరేకంగా వేసి దామోదర్ రాజనర్సింహ ను ఎన్నికల్లో ఓడ కొట్టడం ఖాయమని అన్నారు. తన రాజకీయ జీవితాన్ని కాంగ్రెస్ పార్టీ చిన్నాభిన్నం చేసిందని అయినప్పటికీ అన్ని విషయాలను ప్రజల ముందుకు తీసుకపోతూ బహుజన్ సమాజ్ పార్టీ తరపున ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని అన్నారు. కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీల బండారాన్ని బయట పెడుతూ రెండు పార్టీల చెంప చెల్లుమనేటట్టు బి ఎస్ పి అభ్యర్థిగా గెలిచి తన సత్తా ఏమిటో నిరూపిస్తానని అన్నారు. బీసీ ముదిరాజ్ బిడ్డ అయినా తనను సంపండ వర్గాల బిడ్డగా ప్రజలు ఆదరించి బహుజన సమాజ్ పార్టీ గుర్తు అయిన ఏనుగు గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తారని అన్నారు.

**ఘర్షణ వాతావరణం లో నీలం మధు నామినేషన్"**

శుక్రవారం పటాన్చెరులో కాంగ్రెస్, బి ఎస్ పి పార్టీ కార్యకర్తల ఘర్షణ వాతావరణంలో నీలం మధు ఎన్నికల అధికారులకు నామినేషన్ అందజేశారు. నామినేషన్ ప్రక్రియలో బీఫామ్ తో పాటు మధుకు మద్దతుగా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు బి ఈశ్వర్ రెడ్డి, దయానంద్, విజయ్ ఆర్య తో పాటు స్థానిక నాయకులు శ్రీశైలం నర్సింగ్ యాదవ్, వినయ్, ప్రశాంత్ లు చిట్కుల్ మల్లన్న దేవాలయం నుండి పటాన్ చెరు ఎన్నికల కార్యాలయం వరకు భారీ ఎత్తున ఊరేగింపుతో చేరుకొని నీలం మధు తన నామినేషన్ దాఖలు చేశారు.



నీలం మధుకు బిఎస్‌పి పార్టీ బి ఫాం అందజేస్తున్న బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు



బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు నీలం మధుకు బి ఎస్ పి పార్టీ బి ఫాం అందజేస్తున్న చిత్రం

## పటాన్‌చెరువు బిఎస్‌పి అభ్యర్థి నీలం మధు గెలుపు తథ్యం

### - బీఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోడుబట్ల నర్సింగరావు

పటాన్చెరు నియోజకవర్గంలో నుండి బిఎస్‌పి పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నీలం మధు గెలవడం తథ్యమని బి.ఎస్.పి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోడుబట్ల నర్సింగరావు అన్నారు బి ఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీలు నీలం మధుకు అన్యాయం చేశాయని గుర్తించి బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నీలం మధును హక్కున చేర్చుకొని పటాన్చెరు బీఎస్పీ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయడానికి పెద్ద మనసుతో అవకాశం కల్పించాడని అన్నారు. నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఆర్థికంగా వెనుకబడిన అగ్రకులాల పేదలు అందరూ కలిసి నీలం మధు గెలుపుకై కృషి చేస్తారని అన్నారు. రాష్ట్రంలోని అణగారిన కులాలు బీఎస్పీ పార్టీ వైపు చూస్తున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారం చేజిక్కించుకునే దిశలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజలు బిఎస్పిని ఆదరిస్తున్నారని అత్యధిక అభ్యర్థులు ఎన్నికల్లో గెలిచి డి.ఎస్.పి నీ అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలు సుముఖంగా ఉన్నారని అన్నారు. తెలంగాణ సెంటిమెంట్ పేరుతో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గత పది సంవత్సరాల నుండి తెలంగాణను అవినీతి తెలంగాణగా తయారు చేశారని కల్వకుంట్ల కుటుంబ పాలన చేస్తూ ప్రజలను దోచుకుంటున్నారని అన్నారు. రాష్ట్ర నిరుద్యోగ యువత కెసిఆర్ ప్రభుత్వాన్ని బొంద పెట్టాలని కసితో ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో మెజారిటీ బిఎస్పీ అభ్యర్థులు గెలుస్తున్నారని అన్నారు. బతుకమ్మ పేరుతో కల్వకుంట్ల కవిత లిక్కర్ రాణిగా పేరు సార్థకం చేసుకున్నదని అన్నారు. కల్వకుంట్ల కేటీఆర్ ప్రపంచ మేధావిగా ఫీల్ అవుతున్నాడని అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి, బి ఆర్ ఎస్ పార్టీలకు ప్రభుత్వాలు ఏర్పాటు చేసే అవకాశం ఇచ్చారని ఒక్కసారి బీఎస్పీ కూడా అవకాశం కల్పించాలని సమస్త తెలంగాణ ప్రజలను కోరాడు. ఏది ఏమైనా పటాన్చెరులో నీలం మధు గెలుపును ఎవరు ఆపలేరని అన్నారు.

## కాంగ్రెస్ మైనార్టీ డిక్లరేషన్‌లో కుట్ర : కేటీఆర్



**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు:** రాబోయే ఎన్నికల్లో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డితో సహా, బీజేపీ అభ్యర్థులు ఈటల రాజేందర్, రాజాసింగ్ లు ఓడిపోవడం ఖాయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ, కాంగ్రెస్ కుమ్మక్కై ఆటలాడుతున్నాయని విమర్శించారు. బీజేపీ ముఖ్య నేతల నియోజకవర్గాల్లో కాంగ్రెస్ బలహీనమైన అభ్యర్థులను నిలబెట్టిందని ఆరోపించారు. రేవంత్ టికెట్లు అమ్ముకున్నారని ఆ పార్టీ నేతలే విమర్శిస్తున్నారని చెప్పారు. ఆయన ఎంత ఎక్కువగా మాట్లాడితే బీఆర్ఎస్‌కు అంత లాభమని తెలిపారు. కాంగ్రెస్ ప్రకటించిన మైనార్టీ డిక్లరేషన్‌లో కుట్ర ఉందనీ, బీసీ, మైనార్టీల మధ్య పంచాయతీ పెట్టేందుకు ఆ పార్టీ ప్రయత్నిస్తున్నదని మండిపడ్డారు. మైనార్టీల విషయంలో కాంగ్రెస్, బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఆలోచనలు ఒకే రకంగా ఉన్నాయని ఆయన దుయ్యబట్టారు. మైనార్టీల కులగణన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. వారిని బీసీల్లో చేరిస్తే మైనార్టీలకు అందించే సంక్షేమం ఆగిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మైనార్టీ మంత్రిత్వశాఖ, కార్పొరేషన్, ప్రత్యేక హౌదా కోల్పోతారని తెలిపారు. 2004 నుంచి 2014 వరకు పదేళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ వారి కోసం ఏం చేసిందని ఆయన ప్రశ్నించారు. ఆ కాలంలో వారి సంక్షేమానికి హస్తం పార్టీ రూ.930 కోట్లు కేటాయిస్తే, గత పదేండ్లలో బీఆర్ఎస్ రూ.10 వేల కోట్లు కేటాయించిందని తెలిపారు. జనాభా గణన చేయాలంటే బీసీల లెక్కలు ముందు తేల్చాలనీ, బీసీ మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వారి విషయంలో కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదని ఎద్దేవా చేశారు.

## ఫైబర్‌నెట్ కేసులో పిటి వారెంటుపై విచారణ ఒకటికి వాయిదా




**అమరావతి - ప్రభాత సూర్యుడు:** ఆంధ్రప్రదేశ్ ఫైబర్‌నెట్ కార్పొరేషన్‌లో టిడిపి అధినేత చంద్రబాబు అక్రమాలకు పాల్పడ్డారని సిఐడి నమోదుచేసిన కేసులో విజయవాడలోని ఎసిబి కోర్టులో శుక్రవారం పిటి వారెంటు విచారణకు వచ్చింది. దీనిపై సిఐడి తరఫున న్యాయవాది మెమో దాఖలు చేశారు. ఈ నెల 30 వరకు చంద్రబాబును అరెస్టు చేయొద్దని ఇప్పటికే సుప్రీంకోర్టు తేల్చి చెప్పినందున ఈ పిటి వారెంటు విచారణను ఎసిబి కోర్టు డిసెంబరు ఒకటికి వాయిదా వేసింది. ఇదే ఫైబర్‌నెట్ కేసులో టెరాసాఫ్ట్ ఆస్తులను అటాచ్ చేయాలని సిఐడి దాఖలు చేసిన పిటిషన్‌పైనా కోర్టు విచారణ జరిపింది. పిటిషన్‌పై తదుపరి విచారణను నవంబరు 17కు వాయిదా వేసింది.

## పట్నం కాంగ్రెస్ కు గండంగా దండెం రాంరెడ్డి

**- అంగరంగ వైభవంగా నామినేషన్ ర్యాలీ**

**-వందలాదిగా తరలివచ్చిన జనం**



**అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా దండెం రాంరెడ్డి వేలాదిమంది కార్యకర్తల, అభిమానుల నడుమ భారీగా ర్యాలీగా తరలి వెళ్లి శుక్రవారం అట్టహాసంగా నామినేషన్ వేశారు. కాంగ్రెస్ పార్టీకి గత 20 సంవత్సరాలుగా క్రియాశీలకంగా పనిచేసే ఎమ్మెల్యే టికెట్ ఆశించిన దండెం రాంరెడ్డి టికెట్ రాకపోవడంతో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా బరిలో నిలబడ్డారు. ఈ మేరకు భారీగా జన సందోహం నడుమ రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను సమర్పించారు. పెద్ద అంబర్పేట లోని బోనమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దండెం రాంరెడ్డి మాట్లాడుతూ.. తనకు రావాల్సిన కాంగ్రెస్ బిఫారం ను కొందరు నాయకులు కాంగ్రెస్ అధిష్టానాన్ని తప్పుతో పట్టించి రాకుండా చేశారని ఆరోపించారు. ప్రజాభిమానం, సర్వేలన్నీ తనకు అనుకూలంగా ఉన్నాయని, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ రెబెల్ అభ్యర్థిగా గెలుపొంది తన గెలుపును సోనియాగాంధీకి బహుమతిగా ఇస్తానని దండెం రాంరెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# పదేండ్ల పాలనలో బీఆర్ఎస్‌ది అవినీతే

**- టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి**





**కామారెడ్డి- ప్రభాత సూర్యుడు**

కాళేశ్వరం పేరుతో సీఎం కేసీఆర్ సంపాదించిన అవినీతి సొమ్ముతో ఎన్నికల్లో ఓట్లు కొంటున్నారని కర్నాటక సీఎం సిద్ధరామయ్య ఆరోపించారు. బీఆర్ఎస్ తరపున సీఎం కేసీఆర్, కాంగ్రెస్ తరపున రేవంత్‌రెడ్డి రెండు చోట్ల పోటీ చేస్తున్నారని, రెండు చోట్ల రేవంత్ విజయం సాధిస్తారని అన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో అవినీతి రాజ్యమేలుతోందని, కేసీఆర్‌ను ఇంటికి పంపించడానికి ప్రజలు నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. కామారెడ్డిలో శుక్రవారం రేవంత్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ డిక్లరేషన్ సభలో కర్నాటక సీఎం సిద్ధ రామయ్య హాజరై ప్రసంగించారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొమ్మిదన్నర ఏండ్లలో రూ.125 లక్షల కోట్ల అప్పుచేసి దేశాన్ని దివాళా తీయించారని విమర్శించారు. బీజేపీ నాయకులు మోడీని నమ్ముకొని ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని, మోడీ చరిష్మా ఎక్కడా పని చేయదన్నారు. కర్నాటక ఎన్నికల సమయంలో బీజేపీ.. 40 బహిరంగ సభలు, భారీ ర్యాలీలు.. ఎక్కడెక్కడ నిర్వహించిందో.. అక్కడ కాంగ్రెస్ పార్టీకి అధిక ఓట్లు వచ్చాయని గుర్తుచేశారు. నాలుగు రాష్ట్రాల్లో బీసీలను ముఖ్యమంత్రిని చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు. కర్నాటకలో కాంగ్రెస్ పార్టీ తరపున ఇచ్చిన 5 గ్యారెంటీలు అమలు చేస్తున్నామని, తెలంగాణలో అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేసి చూపిస్తామని స్పష్టంచేశారు.

పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కామారెడ్డికి బూచోడు వస్తున్నాడని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. గెలిపిస్తే కామారెడ్డిని బంగారు తునక చేస్తానని కేసీఆర్ అంటున్నారని, బంగారం చేయడం కాదు కదా పచ్చని పొలాలు న్న భూములను లాక్కుంటాడని రేవంత్‌రెడ్డి విమర్శించారు. తనను నోటుకు ఓటు కేసులో ఇరికిచ్చి జైలు పాలు చేసింది కేసీఆర్ అని, అలాంటి వ్యక్తిని ఎవరూ నమ్మొ ద్దని తెలిపారు. కామారెడ్డి నియోజకవర్గంలోని కోనాపూర్ తాను పుట్టిన ఊరన్న సంగతి ఎన్నికల సమయంలోనే కేసీఆర్‌కు గుర్తుకు వచ్చిందా అని ప్రశ్నించారు. కేసీఆర్ తనను మూడోసారి సీఎం చేయమని అడుగుతున్నారని, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చినందుకా, 17 సార్లు పరీక్షలు నిర్వహించి పేపర్ లీకేజీ చేసినందు కా, భూములను కబ్జాలు చేస్తున్నందుకా, ఇసుక మాఫియాను నడిపిస్తున్నందుకా.. దేనికోసమని ప్రశ్నించారు. కామారెడ్డి నుండి కేసీఆర్ గెలిస్తే కామారెడ్డి ప్రజలు నష్టపోతారని ఆలోచించిన షబ్బీర్ అలీ, కాంగ్రెస్ అధిష్టానం నన్ను కామారెడ్డి నుంచి పోటీ చేయమని కోరితే ఇక్కడికి వచ్చానని తెలిపారు. కేసీఆర్‌కు పోటీ చేయాలనుకుంటే బీసీ వ్యక్తి గంప గోవర్ధన్ ఉన్న కామారెడ్డి నియోజకవర్గమే కనిపించిందా? కొడుకు ఉన్న సిరిసిల్ల, అల్లుడు ఉన్న సిద్దిపేట కనిపించలేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కాళేశ్వరం 21, 22 ప్యాకేజీలను తొందరగా పూర్తి చేసి 3.60 లక్షల ఎకరాలకు నీరు అందిస్తామన్నారు.

### రేవంత్ రెడ్డి నామినేషన్‌కు కేసీఆర్ పూర్వీకుల గ్రామస్తుల విరాళం

కేసీఆర్ పూర్వీకుల గ్రామమైన కొనాపూర్‌కు చెందిన ప్రజలు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కోసం విరాళాలు అందచేశారు. ఈ విరాళాన్ని రేవంత్ రెడ్డి తన నామినేషన్ పత్రాల సమర్పణకు వినియోగించటం విశేషం.

బీసీ డిక్లేరేషన్ ముఖ్యాంశాలు

జనాభా, కులగణన ఆధారంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో వెనుకబడిన బీసీలకు బీసీ డిక్లరేషన్ అమలు

ఐదేండ్లలో బీసీల అభివృద్ధి కోసం లక్ష కోట్లు కేటాయింపు

వెనుకబడిన తరగతుల మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి బీసీలకు రిజర్వేషన్ల పెంపు

లోకల్ బాడీస్‌లో ఇప్పటివరకు 23 శాతం ఉన్న రిజర్వేషన్లు 42 శాతానికి పెంపు,

ప్రభుత్వ ఉద్యోగాలు, పథకాల్లో 32 శాతం రిజర్వేషన్ కల్పన

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ మాదిరిగా బీసీలకు మహాత్మా జ్యోతిబాపూలే సబ్ ప్లాన్ ఏర్పాటు, ప్రతి ఏటా రూ.20 వేల కోట్లు కేటాయింపు

చేతివృత్తుల వారు అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి రూ.10 లక్షల లోన్, జిల్లా కేంద్రాల్లో వృత్తిబజార్ల పేరుతో 50 దుకాణాల సముదాయాలు ఏర్పాటు

ప్రతి జిల్లాలో రూ.50 కోట్లతో ప్రొఫెసర్ జయశంకర్ పేరుతో బీసీ ఐక్యవేదిక భవనాల నిర్మాణాలు

ప్రతి జిల్లా, మండల కేంద్రాల్లో బీసీ గురుకులాలు

కుల సంఘాలకు ఎన్నికలు నిర్వహించి ప్రతి సంఘానికి **రూ.10 లక్షలు అందజేత**

బీసీ కార్మికులకు 50 ఏండ్లకే వృద్ధాప్య పెన్షన్

కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన 1902, 2009 జీవోలని అమలు చేస్తూ బీసీ (డీ)లో ఉన్న ముదిరాజులను బీసీ-ఏ లోకి మార్పు

మత్స్య కార్మికులకు తెలంగాణ ఫిషరీస్ డిపార్ట్‌మెంట్ తరపున చేపలు పెంచుకోవడానికి యూనిట్లకు 90 శాతం ఉచిత నిధులు

# పటాన్‌చెరు ఆర్వో కార్యాలయం వద్ద ఉద్రిక్తత

**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు:** పటాన్‌చెరు అర్బన్: పటాన్‌చెరు నియోజకవర్గ నామినేషన్ల కేంద్రం వద్ద ఒకేసారి నామినేషన్ వేసేందుకు ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు రావడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. బీఎస్పీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఒకేసారి రావడంతో ఆర్వో కార్యాలయం ఎదుట ఉన్న జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఇరు పార్టీల కార్యకర్తలు నినాదాలు చేస్తూ జాతీయ రహదారిపైనే బైఠాయించారు. డీఎస్పీ పురుషోత్తంరెడ్డి ఆధ్వర్యంలో రంగంలోకి దిగిన పోలీసులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఆర్వో కేంద్రంలోకి చొచ్చుకుని వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు బారికేడ్లతో వారిని అడ్డకున్నారు. అనంతరం అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసి వెళ్లిపోయారు.



# పొంగులేటి నివాసంలో ముగిసిన ఐటీ సోదాలు

**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు:**

జూబ్లీహిల్స్‌లోని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి నివాసంలో ఐటీ అధికారుల సోదాలు శుక్రవారంతో ముగిశాయి. మూడు బ్యాగులు, ఒక బ్రీఫ్‌కేస్, ప్రింటర్, కీలక డాక్యుమెంట్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఒక రూమ్ లాక్ చేసి ఉండడంతో కీస్ తీయకుని రావాలని పొంగులేటి భార్యకు ఐటీ అధికారులు సూచించారు. ఈ రోజు మధ్యాహ్నం వరకు ఎదురుచూసి కీస్ తీసుకురాలేకపోవడంతో డోర్ బ్రేక్ చేసి లోపలికి వెళ్లి సోదాలు జరిపారు.పాలేరు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇంట్లో రెండో రోజుల వరకు ఐటీ అధికారులు సోదాలు కొనసాగాయి. అయితే దీనిపై ఐటీ దాడులపై పొంగులేటి స్పందించారు. నాలుగు వందల మంది ఐటీ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. ఇంకా పది చోట్ల ఐటీ దాడులు సాగుతూనే ఉన్నాయి.. సెంట్రల్, స్టేట్ ఎన్నికల కమిషన్ లకు ఫిర్యాదు చేశాను అని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఎన్నికల కమిషన్ ప్రభుత్వాలకు సపోర్టు ఉందా అని పిస్తోంది.. ఎన్నికల కమిషన్ బ్యాలెన్స్ తప్పుతున్నారా లేక అధికారం ఒత్తిడికి లోంగుతున్న రా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతల మీదనే దాడులు జరుగుతున్నాయని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బీజేపీ- బీఆర్ఎస్ పార్టీల మధ్య ఫెవికాల్ సంబంధం ఉంది అని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. తుమ్మల ఇంట్లో తనిఖీల్లో ఏమి లభించలేదు..



నా ఇంట్లో ఐటీ సోదాల్లో వారికి ఏమి దొరకలేదు.. నా అల్లుడు మీద దురుసుగా ప్రవర్తించారు.. నా ఉద్యోగి జయ ప్రకాష్ నీ కొట్టారు.. థర్డ్ డిగ్రీ ఉపయోగించారు.. వంటి కాలు మీద చైర్ లో నిలబెట్టారు.. ఒప్పుకోవాలని బలవంతం చేశారు అని ఆయన వెల్లడించారు. ఐటీ అధికారులు తమ పరిధి దాటి ప్రవర్తిస్తున్నారు అంటూ మండిపడ్డారు. దీని వెనుక కారణాలు ఏమిటి.. మ్యాన్ హ్యాండిలింగ్ చేసే హక్కు ఎవ్వరూ ఇచ్చారు అని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రశ్నించారు. మిమ్ములను ఎవ్వరూ పంపించారు అని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అడిగారు. వారి కోసం మీరు చేసే పద్ధతులు సరికాదు.. తల్లిదండ్రుల మీద చర్యలు తీసుకుంటాము.. జైళ్లలో పెడతమని బెదిరించారు.. అధికారులు మీరు హద్దుల్లో ఉండాలి.. ఐటీ రూల్స్ అందరికీ తెలుసు, అధికారంలో ఉన్న పార్టీకి వత్తాసు పలికితే చాలు అన్నట్లుగా ఉన్నారు అంటూ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు.

# ముగిసిన నామినేషన్ల పర్వం

## - బరిలో అన్ని పార్టీల అధినేతలు



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల పర్వం ముగిసింది. పలుచోట్ల పార్టీ కార్యకర్తల మధ్య కొట్లాటలు, పోలీసుల లాఠీచార్జీలతో ఉద్రిక్తతలు నెలకొన్నా, మొత్తానికి ప్రశాంతంగా తొలి దశ ఘట్టం పూర్తయ్యింది. ఈనెల 13వ తేదీ వరకు నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. 15వ తేదీలోపు నామినేషన్లు ఉపసంహరించుకోవచ్చు. 30వ తేదీ పోలింగ్, డిసెంబర్ 3వ తేదీ ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి జరుగుతుంది. గురువారంనాటికి 119 నియోజకవర్గాల్లో 1,133 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు నామినేషన్ల దాఖలుకు చివరి గడువు కావడంతో అన్ని నియోజకవర్గాల్లో భారీ సంఖ్యలో నామినేషన్లు దాఖలయ్యాయి. మధ్యాహ్నం 3 గంటల లోపు రిటర్నింగ్ కార్యాలయాల ఆవరణలో ఉన్న అభ్యర్థులందరి నామినేషన్లను స్వీకరించారు. దీనితో కొన్ని నియోజకవర్గాల్లో రాత్రి 7 గంటల తర్వాత కూడా నామినేషన్ల స్వీకరణ జరుగుతూనే ఉంది. దీనికి సంబంధించిన తుది సమాచారం రావడానికి మరింత సమయం పడుతుందని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ రాత్రి పది గంటల సమయంలో మీడియాకు తెలిపారు.

ఇప్పటి వరకు అందిన సమాచారం ప్రకారం ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గంలో అత్యధిక నామినేషన్లు దాఖలయ్యాయి. 'ధరణి' వల్ల నష్టపోయిన ఇక్కడి రైతులు, సామాన్య, మధ్యతరగతి ప్రజలు కేసీఆర్‌కు వ్యతిరేకంగా పెద్దఎత్తున నామినేషన్లు దాఖలు చేశారు. గురువారంనాటికే ఇక్కడ 43 నామినేషన్లు దాఖలయ్యాయి. శుక్రవారం మరికొందరు ఇదే కారణంతో నామినేషన్లు దాఖలు చేసేందుకు సిద్ధమయ్యారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో పసుపు బోర్డు కోరుతూ సీఎం కేసీఆర్ కుమార్తె, ప్రస్తుత ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు వ్యతిరేకంగా 178 మంది రైతులు ఇక్కడి నుంచి నామినేషన్లు వేసిన విషయం తెలిసిందే. దీనితో అక్కడి నుంచి కవిత ఓటమిపాలయ్యారు. ఇప్పుడు సీఎం కేసీఆర్‌పై కూడా ఇదే తరహాలో ప్రజలు నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. నిజామాబాద్ అనుభవంతో గజ్వేల్‌లో తేడా వస్తుందని భావించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముందుచూపుతో కామారెడ్డి నుంచి కూడా పోటీచేస్తున్న విషయం తెలిసిందే.

### 426 కేసులు

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం అభ్యర్థులపై 426 కేసులు నమోదైనట్టు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ తెలిపారు. ఈ కేసులన్నింటిపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామనీ, దోషులపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

రూ.538.23 కోట్ల సొత్తు స్వాధీనం

ఎన్నికల షెడ్యూల్ ప్రకటన అనంతరం అక్టోబర్ 9 నుంచి నవంబర్ 10వ తేదీ వరకు నిర్వహించిన తనిఖీల్లో రూ.538.23 కోట్ల సొత్తును స్వాధీనం చేసుకున్నారు.

వీటిలో నగదుతో పాటు బంగారం, వజ్రాలు, ప్లాటినంతో పాటు కుక్కర్లు, క్రీడాసామాగ్రి, చీరలు, బియ్యం, అక్రమ మద్యం, మాదకద్రవ్యాలు వంటివి ఉన్నాయి. నామినేషన్లు ముగియడంతో కేంద్ర బలగాల సారథ్యంలో తనిఖీలను మరింత ముమ్మరం చేయనున్నట్టు ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు.

ప్రస్తుత ఎన్నికల్లో బీజేపీ మినహా అన్నిపార్టీల అధినేతలు పోటీ చేస్తున్నారు. బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ గజ్వేల్, కామారెడ్డి నుంచి పోటీచేస్తుండగా, కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి కొడంగల్‌లో పాటు కామారెడ్డి నుంచీ పోటీచేస్తున్నారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పాలేరు నుంచి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కొత్తగూడెం నుంచీ పోటీచేస్తున్నారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సిర్పూర్ స్థానం నుంచి బరిలో ఉన్నారు. కానీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జీ కిషన్‌రెడ్డి మాత్రం అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు వెనకడుగు వేశారు. ఆయన స్వంత నియోజకవర్గం అంబర్‌పేట నుంచి మాజీ మంత్రి, నకిలీ స్టాంప్‌పేపర్ల కుంభకోణంలో జైలు శిక్ష అనుభవించి వచ్చిన సీ కృష్ణయాదవ్‌ను బరిలో నిలిపారు. రాష్ట్ర అధ్యక్షుడిగా, కేంద్ర మంత్రిగా ఉండి అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోతే ఆ ప్రభావం దేశవ్యాప్తంగా పడుతుందనే భయంతో ఆయన పోటీకి దూరంగా ఉన్నట్టు సమాచారం.

# శివసేన పార్టీ అభ్యర్థి నామినేషన్ దాఖలు

కుత్బుల్లాపూర్ -ప్రభాత సూర్యుడు



పలు పార్టీలతో ప్రజలు విసిగిపోయారని మన నియోజకవర్గంలో శివసేన పార్టీ గెలవడం జెండా ఎగరడం ఖాయమని పార్టీ బలపరిచిన అభ్యర్థి లక్ష్మణ్ కాక ప్రెస్ మీట్ లో తెలిపారు. నన్ను గెలిపిస్తే కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మానసిక వికలాంగులకు మరియు శారీరక వికలాంగులకు మా పార్టీ తరపున పెద్ద ఆసుపత్రి ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామని భారీ మెజార్టీతో నన్ను గెలిపించండి అని ఆయన అన్నారు. అనంతరం శుక్రవారం చివరి రోజు కావడంతో తెలంగాణ శివసేన పార్టీ తరపున బలపరిచిన అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు హీరాలాల్ ,సాంబశివరావు ,ప్రదీప్ రెడ్డి ,దీపిక , పిల్లి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# బిల్లుల విషయంలో ఆలస్యం చేయొద్దు

## - గవర్నర్ల తీరు ఆందోళనకరం
## - సుప్రీం ధర్మాసనం ఆగ్రహం
## - కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు
## -విచారణ 20కి వాయిదా



న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు : నిప్పుతో ఆటలాడొద్దని గవర్నర్లను అత్యున్నత న్యాయస్థానం హెచ్చరించింది. తమిళనాడు, పంజాబ్ గవర్నర్లపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అసెంబ్లీలో ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదించిన బిల్లులపై గవర్నర్లు వ్యవహరిస్తున్న తీరును సర్వోన్నత న్యాయస్థానం తప్పుబట్టింది. బిల్లులను ఆమోదించడంలో గవర్నర్లు చేస్తున్న జాప్యంపై పంజాబ్, తమిళనాడు ప్రభుత్వాలు దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ జెబి పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. ప్రజలెన్నుకున్న నేతల ద్వారా అసెంబ్లీలో ఆమోదం పొందిన బిల్లుల విషయంలో ఆలస్యం చేయొద్దని ఇరు రాష్ట్రాల గవర్నర్లను హెచ్చరించింది. బిల్లులపై గవర్నర్ల తీరు తీవ్రమైన ఆందోళన కలిగించే విషయమని ధర్మాసనం పేర్కొంది. పెండింగ్ బిల్లులపై నిర్ణయం తీసుకోవాలని పంజాబ్ గవర్నర్ బన్వరీలాల్ పురోహిత్‌కు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. "మీరు నిప్పుతో ఆడుకుంటున్నారు. సమావేశాలు సక్రమంగా జరగలేదన్న కారణంతో అసెంబ్లీ ఆమోదించిన బిల్లులు చెల్లవని గవర్నర్ ఎలా చెబుతారు. పంజాబ్‌లో గవర్నర్, ప్రభుత్వం మధ్య జరుగుతున్న పరిణామాలపై మేం సంతృప్తికరంగా లేం. ఇలాంటి చర్యలతో పార్లమెంటరీ ప్రజాస్వామ్యన్ని కొనసాగిస్తామా? ఇది చాలా తీవ్రమైన విషయం" అని ధర్మాసనం స్పష్టం చేసింది. దేశం స్థిరపడిన సంప్రదాయాలపై నడుస్తున్నదనీ, వాటిని అనుసరించాల్సిన అవరసం ఉందని నొక్కి చెప్పింది.

తమిళనాడు రాష్ట్ర శాసనసభ ఆమోదించిన 12 బిల్లులకు ఆమోదం తెలిపేందుకు నిరాకరించిన తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవిపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. తమిళనాడు రాష్ట్రం లేవనెత్తిన అంశాలు చాలా ఆందోళన కలిగిస్తున్నాయనీ, ఆర్టికల్ 200 కింద గవర్నర్‌కు 12 బిల్లులు పంపిస్తే ఒక్కదానిపైనా నిర్ణయం తీసుకోలేదని పేర్కొంది. కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఈ విషయంలో అటార్నీ జనరల్, సొలిసిటర్ జనరల్‌ల సహాయాన్ని కూడా కోర్టు కోరింది.

### గవర్నర్ల ప్రవర్తన రాజ్యంగ విరుద్ధం: అభిషేక్ మను సింఘ్వీ

పంజాబ్, తమిళనాడు ప్రభుత్వాల తరపున వాదిస్తున్న సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ మాట్లాడుతూ.. బిల్లులపై చర్య తీసుకోవడానికి గవర్నర్లు నిరాకరించే ధోరణి ఇప్పుడు దేశంలోని అనేక రాష్ట్రాల్లో కనిపిస్తోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వర్సెస్ గవర్నర్ల సమస్య పంజాబ్ నుంచి తమిళనాడుకు, కాశ్మీర్ నుంచి కన్యాకుమారికి విస్తరిస్తోన్న వ్యాధి అని, దీనిని పరిష్కరించాల్సిన అవసరం ఉందని కోర్టుకు తెలిపారు. గవర్నర్ల ప్రవర్తన రాజ్యంగ విరుద్ధమనీ, వారి చర్యలు ప్రభుత్వ పాలనపై ప్రభావం చూపుతాయని తెలిపారు. "దాదాపు రెండు మూడు సంవత్సరాల క్రితం తమిళనాడు అసెంబ్లీ ఆమోదించిన బిల్లులపై గవర్నర్ సంతకం చేయటం లేదు. రిమిషన్ ఆర్డర్‌లకు సంబంధించిన బిల్లుపైనా సంతకం చేయడం లేదు. ప్రాసిక్యూషన్ లేదా రిమిషన్ కోసం శాంక్షన్ ఇవ్వాలని మిమ్మల్ని వేడుకుంటున్నాం అనే లేఖ ఇక్కడ ఉంది. జైలులో ప్రజలు ఉన్నారు. ఏదో ఒకటి చేయాలి" అని సింఘ్వీ అన్నారు. సింఘ్వీతో పాటు తమిళనాడు తరపున సీనియర్ న్యాయవాదులు ముకుల్ రోహత్గీ, పి. విల్సన్ కూడా హాజరయ్యారు. అనంతరం అసెంబ్లీ ఆమోదించిన బిల్లులపై పంజాబ్ గవర్నర్ బన్వరీలాల్ పురోహిత్ తీసుకున్న చర్యల వివరాలను తమకు అందజేయాలని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను కోర్టు ఆదేశించింది. కేసును దీపావళి తరువాత సోమవారం (నవంబర్ 20) విచారిస్తామని చెబుతూ వాయిదా వేసింది.

డీఎంకే నేతృత్వంలోని ప్రభుత్వానికి, గవర్నర్ ఆర్ఎన్ రవికి మధ్య, పంజాబ్‌లో ఆప్ ప్రభుత్వానికి గవర్నర్ పురోహిత్‌కి మధ్య ఇటీవలి కాలంలో విబేధాలు తలెత్తాయి. ఈ నేపథ్యంలో అసెంబ్లీలో ఆమోదించిన బిల్లులను పాస్ చేయడంలో గవర్నర్లు ఉద్దేశ్యపూర్వకంగా అలసత్వం ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. కాగా పలు రాష్ట్రాల్లో గవర్నర్ల తీరుపై సుప్రీంకోర్టు నవంబర్ 6న ఆందోళన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. గవర్నర్లకు ఆత్మపరిశీలన అవసరమని వ్యాఖ్యానించింది. రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోదించిన బిల్లుల అంశం తమ వద్దకు చేరక ముందే గవర్నర్లు తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. రాష్ట్ర శాసనసభ ఆమోదించిన పది కీలక బిల్లులకు ఆమోదం తెలిపేలా రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌ను ఆదేశించాలని కోరుతూ తెలంగాణ కూడా గతంలో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. కేరళకు చెందిన ఇలాంటి పిటిషన్లు కూడా సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నాయి. కేరళ దాఖలు చేసిన పిటిషన్లను కూడా ఈ నెల 20న విచారించనుంది.

# ఎర్రజెండాపై విశ్వాసంతో ముందుకెళ్దాం

## - బహిరంగ సభల్లో రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

ఖమ్మం- ప్రభాత సూర్యుడు



బీజేపీ దేశ వినాశకర సిద్ధాంతాన్ని ఎదుర్కొ నేందుకే బీఆర్ఎస్, కాంగ్రెస్‌తో పొత్తుకు సిద్ధపడ్డాం కానీ అవేదో దేశ ఉద్ధారక పార్టీలు అని కాదని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. మునుగోడు ఉప ఎన్నికల్లో మద్దతు ఇవ్వాల్సిందిగా కేసీఆర్ కోరితే బీజేపీని వ్యతిరేకించే శక్తులుగా సపోర్టు చేశామన్నారు. ఆ ఎన్నికల్లో బీజేపీ గెలిచి ఉంటే ఇప్పుడు కాంగ్రెస్‌లో చేరిన నాయకులంతా బీజేపీలో జాయిన్ అయ్యేవారన్నారు. శుక్రవారం సీపీఐ(ఎం) మధిర, వైరా నియోజకవర్గాల అభ్యర్థులు పాలడుగు భాస్కర్, భూక్యా వీరభద్రం నామినేషన్ల సందర్భంగా నిర్వహించిన ర్యాలీలతో మధిర, వైరా పట్టణాలు ఎరుపెక్కాయి. వేలాదిమంది స్వచ్ఛందం గా తరలివచ్చి ప్రదర్శనలో భాగమయ్యారు. భారీ జన సందోహంతో వెళ్లి పాలడుగు భాస్కర్, భూక్యా వీరభద్రం నామినేషన్లు సమర్పించారు. ఈ సందర్భ ంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభల్లో తమ్మినేని మాట్లాడారు. ఇప్పుడు బలమైన నాయకుడిగా కాం గ్రెస్ చెబుతున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎర్రజెండా భిక్షతోనే బలపడిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నా రు. ఎర్రజెండాదే మళ్లీ.. అనే విశ్వాసంతో ముం దుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రధాని పదవినే కాలిగోటి తో సమానంగా చూసిన సీపీఐ (ఎం)కు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రి పదవులు ఇస్తామనడం హాస్యా స్పదమన్నారు. విఫలమైన పొత్తులకు బీఆర్ఎస్, కాం గ్రెస్‌లే బాధ్యత వహించాలని సూచించారు. రాజ్యాం గాన్ని, సకల ఆస్తులను బీజేపీ కాంటాల్లో పెట్టి అమ్మే స్తుందని విమర్శించారు. బోడేపూడి వెంకటేశ్వరరావు, కట్టా వెంకట నరసయ్య వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తూ వైరా, మధిర సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మస్కు నరసింహ



యాచారం– ప్రభాత సూర్యుడు: యాచారం మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మస్కు నరసింహ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మస్కు నరసింహ మాట్లాడుతూ పోలీసుల వైఫల్యం వల్లే ఈ దాడులు జరిగాయి. ఇద్దరికీ ఒకే సమయంలో ఎలా అనుమతులు ఇస్తారు. అని అన్నారు. రాజకీయంలో గెలుపోటములు సహజం తుది తీర్పు ప్రజలు నిర్ణయిస్తారు. కాంగ్రెస్ పార్టీకి వచ్చిన జనాన్ని చూసి ఓర్వలేక భయపడి దాడులకు పాల్పడ్డ బిఆర్ఎస్ పార్టీ నాయకులు. మంచి రెడ్డి కిషన్ రెడ్డి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు అందుకే బీ ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై తిరగబడ్డారు. ఇలాంటి గొడవలకు మేము భయపడేది లేదు మీరు చేసే అరాచకాలు ప్రజలు గమనిస్తున్నారు.. ప్రజలే మీకు తగిన బుద్ధి చెపుతారు. ప్రజలు మార్పు కోరుతున్నారు ఒక్క అవకాశం ఇవ్వండి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తాం అని అన్నారు ఈ కార్యక్రమంలో క్యాంపైన్ కమిటీ రాష్ట్ర కో ఆర్డినేటర్ గజ్జి రామకృష్ణ యాదవ్ , సొసైటీ బ్యాంక్ మాజీ ఛైర్మెన్ నాయిని సుదర్శన్ రెడ్డి, మాజీ సర్పంచ్ సురేందర్ రెడ్డీ , మహిళ నాయకురాలు అమృత సాగర్ , కాంగ్రెస్ పార్టీ సీనయర్ నాయకులు ఉప్పల భాస్కర్, శ్రీనివాస్ నాయక్, అక్బర్, రాంనాథ్ రెడ్డీ, గడల , ముచ్చర్ల సంపత్ ,మల్లేష్, సుదీర్ రెడ్డీ ,కోరే జగదీష్ బొజ్జ వెంకట్ రెడ్డి, శ్రీశైలం, సాహిద్ , శివలింగ చారి , యాదయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల క్షేమమే నా ధ్యేయం

**ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి**

-నంది వనపర్తి లో గులాబీ మయం

-నంది వనపర్తి లో అశేష జన సందోహం

-నందీశ్వర క్షేత్రం నుండి ప్రారంభమైన ప్రచార యాత్ర



యాచారం - ప్రభాత సూర్యుడు

యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో వెలిసిన నందీశ్వర క్షేత్రం శంకర పార్వతీ సరస్వతి ఆంజనేయస్వామి మంచి రెడ్డి కిషన్ రెడ్డికి నంది వనపర్తి గ్రామం ఒక సెంటిమెంట్ ముందుగా ప్రచారం చేయాలన్న మంచి పని చేయాలన్న నంది వనపర్తి నుంచే ప్రారంభం చేస్తారు. గత 15 సంవత్సరాల నుండి మీ దీవెనలతోని ఈ గ్రామంలోని అభివృద్ధి కార్యక్రమాలకు నోచుకోని ఈ ఎన్నికలలో మీరందరూ ఆశీర్వదించాలని మరొక్కసారి ఓటు వేసి గెలిపిస్తారని కోరుకుంటున్నా. గత ఐదు సంవత్సరాలలో 58 కోట్ల రూపాయలు అభివృద్ధి జరిగింది. రైతుబంధు, ఆసరా పింఛన్లు, కెసిఆర్ కిట్లు, కళ్యాణ లక్ష్మి, సాది ముబారక్, సిఎంఆర్ ఫండ్ ,మంచినీటి వ్యవస్థ 4 కోట్ల80 లక్షల 95వేల 881 రూపాయలు అభివృద్ధి జరిగాయి. ప్రభుత్వం ఆనాడు ఐదు సంవత్సరాల క్రితం మాట ఇచ్చిన ప్రకారం సిసి రోడ్లు, ప్రతి ఇంటికి మంచినీరు, ప్రతి గ్రామంలో అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్ దే అన్నారు. ఆసరా పింఛన్లు నంది వనపర్తి గ్రామంలో 437 మందికి రావడం జరిగింది. గ్రామీణ ప్రాంతంలో 15 సంవత్సరాలుగా ప్రశాంత వాతావరణ ఉంది కొట్లాటలు లేవు గొడవలు లేవు ఇబ్బందులు లేవు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ప్రతి గ్రామంలో అభివృద్ధి కావాలి సిసి రోడ్లు డ్రైనేజీలు మంచినీటి వ్యవస్థ ఉచిత విద్యుత్తు లో వోల్టేజ్ కరెంటు గాని ఇబ్బందులు లేవన్నారు. ఐదేండ్లకు ఒకసారి వచ్చి మూడు పార్టీలు మారి మూడు గుర్తులు మీద ఓడిపోయి మా మీద రాళ్లతో దాడి చేశారని కాంగ్రెస్ పార్టీ మీద మండిపడ్డారు.నిన్న జరిగిన నామినేషన్ యాత్రలో 30 వేల మందితో ర్యాలీ తీసిన మీ అందరి ఆశీర్వాదంతో నామినేషన్ వేశాను. 15 సంవత్సరాల నుండి ఎక్కడ కూడా గొడవలు లేవన్నారు. నంది వనపర్తి సింగారం తాటిపర్తి కురిమిద్య లో భూములు ఎవరు కూడా అమ్ముకోవద్దు భవిష్యత్తులో భూములకు మంచి రేటు వస్తుంది. కెసిఆర్ పోడు భూములు లావణ్య పట్టా భూములు పట్టాలు ఇస్తారని వచ్చే 3 ,4 సంవత్సరాలలో ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం అమ్మాయిలకు గాని అబ్బాయిలకు గాని చదువుకున్న వారికి న్యాయం చేస్తానని ఎం.కె ఆర్ ఫౌండేషన్ ద్వారా కోచింగ్స్ ఇచ్చి 1068 మందికి ఉద్యోగాలు ఎస్సై, కానిస్టేబుల్, పంచాయతీ కార్యదర్శి ఉద్యోగాలు రావడం జరిగింది. వచ్చే మార్చిలో ఆసరా పింఛన్లు 5వేలు, వికలాంగులకు 6000 రూపాయలు, గ్యాస్ 400 రూపాయలకే ఇవ్వడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉదయశ్రీ రవీందర్ రెడ్డి, ఉపసర్పంచ్ మూడెడ్ల గోవర్ధన్ రెడ్డి, ఎంపీటీసీ రజిత రాజునాయక్, బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి, జెడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య , వార్డు మెంబర్లు ఓరుగంటి రాధిక, మేకం శంకర్ , గౌర పావని, బండి ఉమారాణి , తెలగ మల్ల అనిత, శోభ,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రమేష్ గౌడ్ , కార్యదర్శి పాచ్య భాష ,పిఏసిఎస్ చైర్మన్ టి రాజేందర్ రెడ్డి ,గ్రామ శాఖ అధ్యక్షులు పంది సుధాకర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,కొండాపురం శ్రీశైలం , నిట్టి బీరప్ప, ముచ్చర్ల, గణేష్, ప్రవీణ్, యాదయ్య, వెంకటరమణ ,బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిబ్బందికి, ఓటర్లకు..పోలింగ్ కేంద్రాల వద్ద సదుపాయాలు కల్పించాలి

**- సెంట్రల్ అబ్జర్వర్ అభరు నందన్ అబస్థా**



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు: ఈనెల 30న జరుగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల సిబ్బందికి, ఓటు వేయడానికి వచ్చే ఓటర్లకు మౌలిక వసతులు కల్పించాలని ఎన్నికల సెంట్రల్ అబ్జర్వర్ అభరు నందన్ అభస్థా అధికారులకు సూచించారు. హన్మకొండ జిల్లా శాయంపేట మండలంలోని శాయంపేట, పత్తిపాక, కొత్తగట్టుసింగారం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను శుక్రవారం ఆయన సందర్శించి పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం ఉందా, కేంద్రాల్లోని గదులకు కిటికీలు ఉన్నాయా.. మరుగుదొడ్లు వినియోగంలో ఉన్నాయా.. అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సిబ్బందికి, ఎన్నికల రోజు వచ్చే ఓటర్లు వినియోగించుకునేందుకు మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలన్నారు. భూపాలపల్లి ఏడీఏ నర్సింగం పాల్గొన్నారు.

# డిసెంబర్ 9న తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం

**- కోదాడ కార్నర్ మీటింగ్‌లో కర్నాటక ఉపముఖ్యమంత్రి డికె.శివకుమార్**



కోదాడరూరల్-- ప్రభాత సూర్యుడు

తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ పాలనలో కట్టిన ప్రాజెక్టులన్నీ కుంగిపోతున్నాయని కర్నాటక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో కార్నర్ మీటింగ్‌లో మాట్లాడారు. బీఆర్ఎస్ మునిగిపోయే నావ లాంటిదని, డిసెంబర్ 9వ తేదీన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని దీమా వ్యక్తం చేశారు. కోదాడలో కాంగ్రెస్ అభ్యర్థి పద్మావతి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి 25 వేల మెజార్టీతో గెలుస్తారన్నారు. ప్రజలు కేసీఆర్ మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఇల్లు లేని వారికి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 100 గజాల స్థలంతోపాటు ఇల్లు కట్టుకోవడానికి ఉచితంగా రూ.5 లక్షలు ఇస్తుందని చెప్పారు. కాంగ్రెస్ 6 గ్యారెంటీ పథకాలు కర్నాటకలో నాలుగు నెలల నుంచి అమలు అవుతున్నాయన్నారు. ఇక్కడా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామని తెలిపారు. మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. కేసీఆర్, కేటీఆర్ కర్నాటకకు వచ్చి తాము అమలు చేస్తున్న హామీలను చూడొచ్చన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి రఘువీరారెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వేరుపడినా రెండు రాష్ట్రాల డీఎన్ఏ ఒకటే అన్నారు. రెండు చోట్లా కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముజూర్‌నగర్, కోదాడ ప్రజలు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పద్మావతి రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చందర్‌రావు, ఉత్తమ్ పద్మావతిరెడ్డి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీలతో సహా ఓబీసీలకు న్యాయమైన రిజర్వేషన్లు




హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోపు కులగణన నిర్వహిస్తామని మైనార్టీలకు కాంగ్రెస్ హామీ ఇచ్చింది. మైనార్టీలతో సహా ఓబీసీలకు న్యాయమైన రిజర్వేషన్లు కల్పిస్తామని మైనార్టీ డిక్లరేషన్‌లో పేర్కొంది. దీంతోపాటు మైనార్టీలకు రూ. 4వేల కోట్ల బడ్జెట్ కేటాయించడంతోపాటు ప్రత్యేక మైనార్టీ సబ్‌ప్లాన్ రూపొందిస్తామని తెలిపింది. గురువారం హైదరాబాద్‌లోని నాంపల్లిలో ఓ పంక్షన్‌హాల్‌లో టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షీద్, మాజీ మంత్రి షబ్బీర్ అలీ, అభ్యర్థులు ఆజహరుద్దీన్, సునీతారావు, రోహిన్‌రెడ్డి, నాయకులు నిజాముద్దీన్, ఉజ్మాషాకీర్, అలీ మస్కతి తదితరులు 'మైనార్టీ డిక్లరేషన్'ను విడుదల చేశారు.

**అందులోని కొన్ని ముఖ్యాంశాలు**

నిరుద్యోగ మైనారిటీ యువత, మహిళలకు సబ్సిడీ రుణాలను అందించేందుకు ఏడాదికి రూ. 1,000 కోట్లు. అబ్దుల్ కలాం తౌఫా-ఎ-తలీమ్ పథకం ఎంఫిల్ పూర్తి చేస్తున్న ముస్లిం, క్రిస్టియన్, సిక్కు మరియు ఇతర మైనార్టీ యువతకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం. పీహెచ్‌డీ విద్యార్థులకు అదనంగా పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తయిన తర్వాత లక్ష, గ్రాడ్యుయేషన్‌కు రూ.25వేలు, ఇంటర్‌కు రూ.15వేలు,10వ తరగతికి రూ.10వేలు. తెలంగాణ సిక్కు మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్‌ను స్థాపించి, మైనార్టీ సంస్థల్లో ఖాళీలను భర్తీ. ఉర్దూ మీడియం ఉపాధ్యాయుల నియామకానికి ప్రత్యేక డీఎస్సీ. ఇమామ్‌లు, మ్యూజిన్‌లు, ఖాదీమ్‌లు, పాస్టర్లు, గ్రంథిలతో సహా అన్ని మతాల పూజారులకు నెలవారీ గౌరవ వేతనం రూ.10వేల నుంచి రూ.12వేలు. వక్ఫ్ బోర్డు యొక్క భూమి, ఆస్తి రికార్డులను డిజిటలైజ్. వక్ఫ్ బోర్డ్ యొక్క ఆక్రమణకు గురైన ఆస్తులను తిరిగి తీసుకుంటాం.

**ముస్లిం, క్రిస్టియన్ శ్మశాన వాటికల కోసం భూమి**

ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద ఇండ్లులేని మైనార్టీ కుటుంబాలందరికీ ఇంటి స్థలం. దాని నిర్మాణానికి రూ.5 లక్షలు. ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు ఇతర మైనార్టీలకు చెందిన కొత్తగా పెళ్లైన జంటలకు రూ.1.6 లక్షల సహాయం . పాత నగరంలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసేందుకు కులీ కుతుబ్‌షా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (క్యూక్యూఎస్‌యూడీఏ) ఏర్పాటు.

# స్థాయిని మరిచి మాట్లాడితే ఊరుకునేది లేదు

**మాజీ మున్సిపాలిటీ అధ్యక్షులు కంచర్ల సత్యనారాయణరెడ్డి (చింటు)**

**- పట్నం దాడిని ఖండించిన మున్సిపాలిటీ నాయకులు**



అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు : స్థాయిని మరచి మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు మాట్లాడు తున్నారని, తమ స్థానం ఎక్కడుందో చూసుకుని మాట్లాడాలని పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ నాయకులు హెచ్చరించారు. ఇబ్రహీంపట్నం నామినేషన్ల సందర్భంగా కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీల మధ్య జరిగిన దాడిని తీవ్రంగా వ్యతిరేకించారు. పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. మంచి రెడ్డి కిషన్ రెడ్డి గురువారం నిర్వహించిన నామినేషన్ల ర్యాలీలో కాంగ్రెస్ గుండాలు ఓడిపోతామని భయంతో భౌతిక దాడులకు పాల్పడ్డారని ఆరోపించారు. నామినేషన్ ర్యాలీలో అశేషంగా పాల్గొన్న ప్రజానీకాన్ని చూసి తట్టుకోలేక, అక్కసుతో రాళ్ల దాడి చేశారని, పట్నం నియోజకవర్గం లో ఉన్నటువంటి ప్రశాంత వాతావరణన్ని కొల్లగొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు తమ స్థాయిని మరచి మాట్లాడుతూ, రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. మంచి రెడ్డి కిషన్ రెడ్డి థాయిని గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్ నాయకులకు లేదని, ఎన్నికల్లో గెలుపొంది తమ సత్తా ఏంటో చూపాలని ఈ సందర్భంగా సవాల్ విసిరారు. మళ్లీ ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడితే తామేమి చేతులు ముడుచుకొని కూర్చోలేదని, వచ్చే ఎన్నికల్లో మంచిరెడ్డి కిషన్ రెడ్డిని గెలిపించి అందరికీ తగిన గుణపాఠం చెబుతామని ఈ సందర్భంగా అన్నారు. కళ్లెం ప్రభాకర్ రెడ్డి, గౌని భాస్కర్ గౌడ్, గోవర్ధనం ప్రవీణ్ కుమార్, పాశం దామోదర్, పొగాకు నరసింహ, దేశారం బాలకృష్ణ, ఎండి సత్తార్, పిల్లి నగేష్ యాదవ్, కోటేశ్వరరావు, పరశురాం, రాజు గౌడ్, నిరంజన్, ఇర్ఫాన్ పాల్గొన్నారు.

# ఓటమి భయంతోనే బిఆర్ఎస్ నాయకుల దాడి

**-మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్తపల్లి జైపాల్ రెడ్డి**

అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు : కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే నామినేషన్లలో బిఆర్ఎస్ కార్యకర్తలు దాడికి పాల్పడ్డారని కాంగ్రెస్ పార్టీ పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి విమర్శించారు. నామినేషన్ల సందర్భంగా ఇబ్రహీంపట్నం పట్టణ కేంద్రంలో జరిగిన ఘర్షణలను పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు ఖండించారు. శుక్రవారం పెద్ద అంబర్పేట్ కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. నామినేషన్ల పర్వమునగా తమ కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రవర్తించారని, తొడలు కొడుతూ రెచ్చగొట్టి ఘర్షణ వాతావరణాన్ని నెలకొల్పారని విమర్శించారు. ప్రజలలో తమకు వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక, ఓడిపోతామని అక్కసుతో దాడులకు పాల్పడ్డారని అన్నారు. క్రమశిక్షణ గల కాంగ్రెస్ కార్యకర్తలుగా ఊరుకున్నామే తప్ప, చేతగాని వాళ్ళం కాదని హెచ్చరించారు. కామేంటో ఎన్నికల్లో గెలుపొంది దాడికి ప్రతి సమాధానం చెప్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చామ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి, సిద్ధంకి కృష్ణారెడ్డి, పసుల రాజేందర్, గారాల శ్రీనివాస్ గౌడ్, బొర్ర సురేష్, గంట శ్రీనివాసరెడ్డి, కందాడి సుప్రసేనారెడ్డి, చెవుల చిరంజీవి, పాలడుగు నాగార్జున, యాంజల్ సంజీవ, మధు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215